ప్రసాదరావుకి ఫొటోలంటే తగని పిచ్చి. ఎవరైనా ఫొటో తీస్తానంటేచాలు, ఎంతదూరమైనా పోగలడు. కానీ అతనితో ఎవరూ 'నీకు ఫొటో తీస్తా' నన లేదు.

సాధారణంగా తీరని ఆశలుండేవి, మధ్యతరగతి వారికే కనుక, ఆ తీరని ఆశలు ప్రసాదరావులో చాలా ఎక్కువగా ఉన్నాయి. కనుక—ప్రసాదరావు మధ్య తరగతి మనిషి.

అతనికి "ఫూర్ బాయస్ ఫండ్" కూడా చదువుకునే టపుడు లభించింది ఎగిరి గంతేయబోయి, వాళ్ళ గుమ్మాలు పొట్టిగా వున్నాయని మానేశాడు ప్రసాద రావు.

వాళ్ళ ఊళ్ళో రెండే రెండు ఫోటో స్టుడియో లున్నాయి. ఒకటి రాజ్ కమల్, రెండు గోవిందా.

రాజ్ కమల్‌లో తీసిన ఫో టో లు బావుంటాయి. కానీ అక్కడ ఫోటో తీయించుకోవాలంటే పైసలెక్కువకావాలి

'గోవిందా' లో తీ యి ం చు కున్న ఫొటోలు గోవిందకొడతాయి. కానీపరమ చీప్.

## ● వేణుగోపాల్

---

# ఫొటో

కనుక—''అతనొక—బీదబాలుడు''— అనినా అనవచ్చు.

వాళ్ళనాన్న ఎలాగెతేనేం, ప్రసాద రావుకి స్కూల్ ఫైనల్ వరకూ చెప్పిం చాడు. ప్రసాదరావు ఆ పరీక్ష ప్యాసై, "ఆంధ్ర ప్రదేశమ్ము నందలి ఏ కళాశా లలోనైనాసరే, ఇతను చేర్చుకొనుటకు అర్హుడు''—అని ఇంగ్లీషులో ముద్ర వేయించుకున్నాడు.

ముద్రయితే వేయించుకున్నాడు కాని, ఆ పైన మరి చదవలేదు ప్రసాదరావు.

ఇంతకీ చెప్పొచ్చిం దేమిటంటే — ప్రసాదరావు యస్సెల్సీ పరీక్ష రాసేట ప్పుడు జీవితంలో మొదటిసారి అతనికి ఫోటో తీయించుకొనే అవకాశం వచ్చింది

ప్రసాదరావు నాన్న గోవింద స్టుడి యోనే ప్రిఫర్ చేశాడు. ఎందుకంటే గోవిందా స్టుడియో ప్రొప్రయిటర్ హరి సర్వోత్తమరావు ప్రసాదరావు చదువు కునే స్కూల్లో డ్రాయింగ్ మాస్టారు. అంతే కాదు; ఆయన ప్రసాదరావు కులా నికి చెందినవారు. మరింక నేం ?

ఫోటో తీయించు కున్నాడు ప్రసాద రావు—

తనకివున్న ముక్కుతప్పడ ఫొటోలో కనిపించక పోవటం ఎంత ఆనందాన్ని కలిగించిందో ప్రసాదరావుకి, తనకి వున్న గిరజాల జుట్టు న ల్లని గుండులాగ కని పించటం అంత విషాదాన్ని కలిగించింది.

మొత్తానికి....

ఆ వూరి డ్రాయింగు మాష్టారు తీసిన ప్రసాదరావు ఫోటో ప్రసాదరావుకి లేని అన్నయ్యఫొటో లాగునో ఎలానోవుంది.

అసలు జరిగిం దేమిటంటే—

ఆ డ్రాయింగు మాష్టారు ప్రింట్ సరిగ్గా చేయకనే, తన సహజ విద్యా చాతుర్యంతో ఫొటో తీయించుకున్న మనుషుల్ని ఊహించి చిత్రిస్తాడనేది నిర్వివాదాంశం. అందుకనే ప్రసాదరావు తీయించుకున్న మొదటి ఫొటో అంత అందంగా వచ్చింది.

ఆ తరువాత మరో ఆరుసంవత్సరాలు ఫొటో తీయించుకునే అవకాశమే రాలేదు ప్రసాదరావుకి.

వాళ మ్మ పో(టో)రగా పో(టో)రగా ఈ మధ్య పెళ్ళి ఒప్పుకున్నాడు ప్రసాదరావు, నాలుగువేలు చేతికొస్తే అవసరాలు తీరుతాయి కదా అని.

పిల్ల పేరు–కామాక్షి.

ఊరిపేరు శానిపిల్లంక.

కామాక్షి సంగతేమోకాని, శానిపిల్లంక మాత్రం దిక్కుమాలిన వూరు. వర్షాకాలం ఆ వూరు పోవాలంటే ప్రెసిడెంట్ ఆఫ్ అమెరికా అయినా సరే, నడిచేపోవాలి. ఆ బురదలో ఆ వూరికి నడిచిన కొత్తమనిషి వళ్ళు హూనమై రెండురోజులుమరికదలడు

పెళ్ళిలో ఫొటోలు తీయించాలన్నాడు ప్రసాదరావు. తీయించమన్నారు ఆడ పెళ్ళివారు. తీయించకపోతే పెళ్ళే మాను కుంటానన్నాడు ప్రసాదరావు. ఏమైతే నేం–నాలుగంటే నాలుగు ఫొటోలు తీయించటానికి ఏర్పాట్లు జరిగాయి.

పెళ్ళి ఫొటోలు తీయించటంతో సహా అతి మామూలుగా ముగిసింది.

మంగళసూత్ర ధారణ మొదటిఫొటో. అందులో మెడవంచుకున్న పెళ్ళికూతురు మెడఇంకా వంచుకున్న పెళ్ళికూతురు తల్లి, సూత్రం కడుతున్న ప్రసాదరావు చేతులు వచ్చాయి. ప్రసాదరావు రాలేదు.

తలంబ్రాలు – రెండోఫొటో – పోసుకుంటున్నపుడు తీశారేమో, ఉద్రేకంగా కదిలిపోయి ప్రసాదరా వెవరో, కామాక్షెవరో తెలియకుండా తయారైంది.

మూడోది గ్రూప్‌ఫొటో.

ప్రసాదరావుకి మరో ప్రక్కన కూర్చున్న చిన్న బావమరిది 'రడీ' అనగానే కదలటంతో ప్రసాదరావుతో సహా నలుగురైదుగురు ఆనవాలు లేకుండా పోయారు,

అవి మూడూ ఫ్లాష్‌తో తీసినవి. ఫ్లాష్ లేకుండా పెళ్ళిరోజు సాయంత్రం తీసిన ఫొటో.... లైటింగ్ తక్కువై రెండు నీడలా పడింది.

"ఇలా వచ్చాయేమిట్రా ఫొటోలు ? అంది కామాక్షితల్లి.

"బాగారాలేదు. కడిగివ్వనంటే బావగారేమంటారోనని.... ఎలా అయినా పరవాలేదు. ఇవ్వు–అని తీసుకున్నాను. అన్నాడు ప్రసాదరావు పెద్ద బావమరిది.

కోపం, నిస్సహాయత. ఏడుపు – ఇంకా ఎన్నో అన్నీ ఒక్కసారి వచ్చి మాట్లాడలేక పోయాడు ప్రసాదరావు. కానీ మాట్లాడుకున్నాడు.

"తనేం పెద్దకోరిక కోరుకున్నాడు ? కారు, మంచి అందమైన ఇల్లు కావాలనుకున్నాడా ? హోదా పదవి, 'ఎ' క్లాస్ తిండి ఇవన్నీ కోరుకున్నాడా ? ఆఫ్టరాల్ ! ఒక్కఫొటో ! జీవితంలో ఒక్కఫొటో మంచిది తీయించుకోవాలనుకున్నాడు. ఆ కోర్కెకూడా నెరవేర లేదు తనకి. తనలాటి వాళ్ళ కనీస కోర్కెలు నెరవేరే రోజు అసలు వస్తుందా ! ●